జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
గురువారం 26-12-2025 పేజీలు : 12

కరీంనగర్ బ్యూరో : జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు ఈనెల 17వ తేదితో ముగియగా, ఇక మున్సిపాలిటీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల వంతు వస్తుందని అన్ని పార్టీల్లోనూ ఆశావహులు పోటికి సిద్ధమవుతున్నారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు తమ మద్దతుదారులను గెలిపించుకోవడంతో రాబోయే ఎన్నికల్లో సైతం అయా పార్టీలు తమ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. పంచాయతీ ఎన్నికల్లో జరిగిన చిన్నచిన్న తప్పులను పునారవృతం కాకుండా రాబోయే ప్రాదేశిక, పురపాలక ఎన్నికల్లో అలా జరగకుండా అన్నిఏర్పాట్లతో సిద్ధమవుతున్నారు. మొత్తంగా జిల్లావ్యాప్తంగా ఇటు పల్లెలు, అటు పట్టణాలు స్థానిక ఎన్నికలకు సిద్ధమవుతున్నాయి. పార్టీ రహిత పంచాయతీ ఎన్నికల్లో గణనీయ బలం చాటుకున్న కాంగ్రెస్‌కు గట్టిపోటి ఇచ్చిన బీఆర్ఎస్ ఎన్నికలకు సిద్ధమవుతుంది. సర్పంచ్ ఎన్నికలు సరే పార్టీ గుర్తులతో నిర్వహించే స్థానిక ఎన్నికల్లో మొదట పురసాలక ఎన్నికలు వస్తాయా? లేక పరిషత్ స్థానిక ఎన్నికలు వస్తాయా అనే విషాయాల్లో ఏదీ స్పష్టంగా తేలనప్పటికి దేనికైన సిద్ధమేనంటున్నారు అయా పార్టీల ఆశావహులు.




# ఏది ముందు?

- ప్రాదేశికమా...పురపాలికమా... - మరో పోరుకు ప్రభుత్వం సిద్ధం - జిల్లాలో రెండు మున్సిపాలిటీలు, 127 ఎంపీటీసీ స్థానాలు, 15 జడ్పీటీసీ స్థానాలు

## మావోయిస్టు అగ్రనేత గణేష్ మృతి

**ఓడిశా ఎన్‌కౌంటర్‌లో సీనియర్ కేడర్ హతం**

**రూ.1.10 కోట్ల ఇనాం ఉన్న నేతకు ముగిసిన ప్రయాణం**





పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి): మావోయిస్టు ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అగ్రనేత గణేష్ (69) ఎన్‌కౌంటర్‌లో హతమ య్యాడు. ఒడిశా రాష్ట్ర అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో ఆయన మృతి చెందినట్లు భద్రతా వర్గాలు వెల్లడించాయి. గణేష్ తలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి రూ.1.10 కోట్ల ఇనాం ప్రకటించాయి.తెలంగాణ రాష్ట్రం నుంచి మావోయిస్టు ఉద్యమంలో కీలకంగా ఎదిగిన గణేష్, దశాబ్దాల పాటు భూగర్భ జీవితం గడిపాడు. 1980ల ప్రారంభం నుంచే నక్సలైట్ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న ఆయన, పలు దాడులు, వ్యూహాత్మక నిర్ణయాల్లో కీలక పాత్ర వహించినట్లు భద్రతా అధికారులు తెలిపారు.తెలంగాణ-ఒడిశా సరిహద్దుల్లో ప్రభావం:గణేష్ ప్రధానంగా తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టు కార్యకలాపాలను సమన్వయం చేశాడని సమాచారం.

మిగతా 9లో...

## దంత వైద్య సేవలను ప్రజలు వినియోగించు కోవాలి

.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

జిల్లా ఆసుపత్రిలో దంత వైద్య చికిత్స చేయించుకున్న జిల్లా కలెక్టర్

5 లో..



# రాజకీయంగా ఎదుర్కోలేక అంజనా టౌన్ షిప్ పై తప్పుడు ఆరోపణలు

**పట్టణ ప్రజలకు తను చేసిన అభివృద్ధి ఏంటో తెలుసు పత్రికల్లో తప్పుడు రాతలు రాస్తే సహించేది లేదు**

**తప్పుడు ఆరోపణలు చేసిన పత్రిక రిపోర్టర్లకు లీగల్ నోటీసులు**

**జమ్మికుంట మున్సిపాలిటీ మాజీ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు**

**జమ్మికుంట, డిసెంబరు25 ( ప్రజాజ్యోతి ):** రాజకీయంగా ఎదుర్కోలేక అంజనా టౌన్ షిప్ పై నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని జమ్మికుంట మున్సిపాలిటీ మాజీ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు మండిపడ్డారు.. గురువారం జమ్మికుంట తన నివాసంలో తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు విలేకరుల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ..రాజకీయ పార్టీ నాయకులు కొంతమంది విలేకరులు నాపై కావాలని రాజకీయంగా దెబ్బ తీయాలని నేపథ్యంలో ఉద్దేశపూర్వకంగా తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రభుత్వ అధికారులకు పిర్యాదు చేస్తూ తప్పుదోవ పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం - శాయంపేట మధ్యలో గల అంజన టౌన్ షిప్ పైన తప్పుడు ఆరోపణలు చేస్తూ వార్త పత్రికల్లో కొందరు తప్పుడు రాతలు రాస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఏదైనా చట్టల ద్వారా వారికి సమాధానం చెప్తానని అన్నారు. అంజన టౌన్ షిప్ పైన తప్పుడు వీడియోలు, తప్పుడు రాతలు వ్రాసిన విలేకరులకు లీగల్ నోటీసులు, జిల్లా కలెక్టర్ లకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గత మూడు సంవత్సరాల నుండి అనేక రకాలుగా నన్ను ఇబ్బందులు గురిచేస్తూ అంజన టౌన్ షిప్ పై ఎంతోమంది ఫిర్యాదులు చేశారని ప్రభుత్వాధికారులు వచ్చి ఎలాంటి ప్రభుత్వ భూమి అంజన్న టౌన్ షిప్ లో లేదని నిర్ధారించారని అన్నారు. కొంతమంది అందులో ఇల్లు కట్టుకొని నివసిస్తున్న ప్రజలను బయ బ్రాంతులకు గురి చేస్తూ ప్లాట్స్ అమ్మకం జరుగకుండా చేస్తూ నష్టం చేకూర్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. 3 సంవత్సరాల క్రితం అంజన టౌన్ షిప్ లేఔట్ ప్రారంభించినప్పుడు అన్ని రకాలుగా ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకున్న తర్వాతనే అందులో క్రయవిక్రయాలను ప్రారంభించామని అప్పటినుండి ప్రభుత్వం ఏ విధంగా అయితే




లేఅవుట్ పర్మిషన్ ఇవ్వడానికి ఎలాంటి అర్హతలు ఉండాలో అన్ని పత్రాలు సంబంధిత అధికారులకు సమర్పించిన తర్వాతనే ప్రారంభించామని రాజేశ్వర్ రావు తెలిపారు.. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో అన్ని రకాల అనుమతి తీసుకున్న మొదటి టౌన్ షిప్ ఇదే అని అన్నారు. రాజకీయంగా ఎన్ని నిందలు వేసిన పట్టణ ప్రజలకు తను ఏంటో తెలుసాని మున్సిపల్ చైర్మన్ గా పదవి లో ఉన్నప్పుడు జమ్మికుంటని ఏ విధంగా అభివృద్ధి చేశానో, ప్రజలకు అధికారులకు తెలుసని ఒకరు తనపై బురదను చల్లితే ప్రజలు నమ్మరని అన్నారు.. అంజన టౌన్షిప్ పై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన అధికారులు వచ్చి అనుమతి పత్రాలు భూమి సరిహద్దులు చూసి లేఅవుట్ క్లియర్ గా ఉందని క్రయవిక్రయాలకు ఇలాంటి ఇబ్బంది లేదని అధికారులు తేల్చి చెప్పిన జీర్ణించుకోలేని కొంతమంది వ్యక్తులు పని పెట్టుకొని ప్రతిసారి ఇలాంటి ఆరోపణలు చేస్తూ జర్నలిస్టుల సహాయంతో తప్పుడు వార్తలు రాపిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కండిపడ్డారు భవిష్యత్తులో ఇలాంటి తప్పుడు వార్తలు రాస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు



**కథలాపూర్, డిసెంబర్ 25(ప్రజాజ్యోతి):** కథలాపూర్ మండల కేంద్రంలో మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి వేడుకలను మండల బిజెపి శాఖ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వాజ్‌పేయి జయంతిని గుడ్ గవర్నెన్స్ డేగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు.వాజపేయిజనసంఘ్కార్యకర్తగా,స్వయసేవకునిగా, ఉత్తమ పార్లమెంటేరియన్ గా, ప్రధానిగా దేశానికి, బీజేపీ కి చేసిన సేవలను కొనియాడారు.ఆయన సేవలను స్ఫూర్తిగా తీసుకుని యువత,నాయకులు ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు మల్యాల మారుతి, జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరరావు,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కొడిపెల్లి గోపాల్ రెడ్డి, కంటే సత్యనారాయణ,సర్పంచ్ మల్యాల రమేష్, సత్యం, ప్రతాప్, శ్రీనివాస్, మహేష్, లింగం,మహేష్, కిషోర్ తదితరులు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలు చర్చిలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**జగిత్యాల టౌన్, డిసెంబర్ 25,ప్రజాజ్యోతిః.** జగిత్యాల జిల్లా లోని పలు చర్చిలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో పిల్లలు పెద్దలు పాల్గొని విజయవంతం చేశారు క్రిస్మస్ సంబరాలు లో సాంట వింతలు, ప్రేమ సందేశాలు వినిపించారు జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ వేడు కలు మెరుస్తూ కొనసాగాయి ఈ సందర్భంగా క్రైస్తవ కుటుంబాలు చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు అలంకరించిన క్రిస్మస్ చెట్లు, రంగురంగుల దీపాలు, బహుమతులు అందరినీ ఆకట్టుకున్నాయి.ముఖ్యంగా పిల్లల కోసం సాంతాక్లాజ్ పాత్రలో వేషధారణ చేసి ఉల్లాసంగా బహుమతులు పంచిన దృశ్యాలు ఆకట్టుకు న్నాయి. క్రిస్మస్ కేక్ కట్ చేస్తూ ఆనందం పంచుకున్న కుటుంబాలు, స్నేహితులు, సహోద్యోగులు ఈ పండుగకు ప్రత్యేకతను తెచ్చారు.ప్రేమ, శాంతి సందేశం క్రిస్మస్ పండుగ ప్రపంచానికి ప్రేమ,శాంతి, సౌభ్రాతృత్వం అనే విలువలపై దృష్టిసారించే సందేశం అందిస్తుంది అని చెప్పారు.పేదలు, అనాథలు, వృద్ధుల హాస్టళ్ళలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మానవతా దృక్పథం వెలుగొందింది అని పేర్కొన్నారు. యువత సంఘసేవా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. మా ర్కెట్లలో సందడి క్రిస్మస్పండుగకు మార్కెట్లు కొత్తదుస్తులు, బహుమతులు, అలం కరణ సామగ్రితో కళకళలాడాయి. షాపింగ్ మాల్స్, బజార్లలో జనసంద్రం చోటు చేసుకుంది. ప్రతీ ఏటా వలే ఈ సంవత్సరం కూడా ప్రత్యేకమైన ఆఫర్లు వినియోగ దారులను ఆకర్షించాయి. సాంతా క్లాజ్– పిల్లల మిత్రుడు క్రిస్మస్ పండుగలో సాంతా క్లాజ్ పాత్ర ఎంతో ప్రత్యేకమైనది. పిల్లల కోసం వినూత్నమైన బహుమతు లతో వచ్చిన సాంతా, వారికి ఆనందాన్ని అందిస్తూ క్రిస్మస్ ను మరింత ప్రత్యేకంగా మారింది ఈ క్రిస్మస్ అందరికీ శాంతి, ప్రేమ, సంతోషాలను అందించా లనే ఆకాంక్షతో సాగే ఈ వేడుకలు, మానవసం బంధాలను మరింత బలపరిచే పండుగగా నిలుచింది.



# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్



**జగిత్యాల టౌన్, డిసెంబర్ 25,ప్రజాజ్యోతిః** జగిత్యాల పట్టణం లోని ధరూర్ క్యాంప్ చర్చ్ లో క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ అంటే ప్రేమ, కరుణ, ఆనందానికి ప్రతీక అని సాటి మనుషులకు సాయం చేయాలని, ప్రేమ ఆప్యాయతతో తోటి వారితో ప్రవర్తించాలని క్రీస్తు బోధనలు తెలుపుతాయి అని అన్నారు.గత బిఆర్ఎస్ పాలనలో క్రిస్మస్ పండుగ ఘనంగా నిర్వహించెవరని క్రిస్మస్ గిఫ్ట్ లో కేసీఆర్ పంపిణీ చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.క్రిస్మస్ పండుగ ప్రజల జీవితాల్లో కొత్త కాంతులు నింపాలని కోరుకుంటూ క్రైస్తవ సోదరులందరికీ క్రిస్మస్ పర్వదినం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు మరియు క్రీస్తు ఆశీస్సులు అందరికీ అందించాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు అనురాధ వెంకటేశ్వర్ రావు బాలే శంకర్ ఎలామాద్రి కిషోర్ గాజుల శ్రీనివాస్ గంగుపెల్లి వేణు మాధవ్ రాగుల రాజు పెండం గంగాధర్ సందకరి సురేష్ చెన్ని నాగేష్ పాస్టర్ లో క్రైస్తవ సోదరి సోదరీమణులు తదితరులు ఉన్నారు.



# అయ్యప్ప దేవాలయంలో మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న భోగ శ్రావణి

**జగిత్యాల రూరల్, డిసెంబర్ 25,ప్రజాజ్యోతిః** జగిత్యాల రూరల్ మండలం పొలస గ్రామంలో శ్రీ అయ్యప్ప దేవాలయంలో మహా పడిపూజ సందర్భంగా ఏర్పాటుచేసిన కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోగ శ్రావణి.ఈ కార్యక్రమంలో మిల్కూరి రాజన్న ఓల్లాల రాజశేఖర్,కూర్మ రమేష్ సంఘ తిరుపతి,గడ్డి మల్లేష్, గోసంగారి



నాగరాజు, జుంగోని లత శంకర్, ముద్దం నీలకంఠ, మసీదు వాణి సుధాకర్, కూర్మ రాజు, గడ్డం గంగాధర్, ఉప్పు కిషన్, రెంటం తిరుపతి, ఎడ్ల మల్లయ్య, రెంటం గంగారెడ్డి, బుర్ర వేణు, నడిపి గంగన్న, అటుకుల సులోచన, బిడుదల లక్ష్మణ్, బోనగిరి అనిల్, దశరథ రాజశేఖర్, కత్రోజి భూమేష్, సిద్ధం అఖిల్ మరియు మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు పొనగంటి మల్లయ్య

**జమ్మికుంట, డిసెంబర్25 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలోని పలు చర్చిలల్లో ఏర్పాటు చేసిన క్రిస్మస్ పండుగ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జమ్మికుంట మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొనగంటి మల్లయ్య వివిధ చర్చిలను సందర్శించి క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ పర్వదిన హార్దిక శు భాకాంక్షలు తెలిపారు.. క్రిస్మస్ శాంతి, ప్రేమ, సోదరభావాల పండుగగా సమాజంలో ఐక్యతను పెంపొందిస్తుందని ఆయన పేర్కొన్నారు. యేసుక్రీస్తు బోధించిన ప్రేమ, క్షమ, సేవా భావాలను జీవితంలో ఆచరించాలని సూచించారు. ఈ సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, కీర్తనలు నిర్వహించగా, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో



చర్చిల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్రిస్టియన్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మనువాద సంకెళ్లకు వ్యతిరేకంగా అంబేద్కర్ మహా తిరుగుబాటు

**డిసెంబర్ 25- మనుస్మృతి దహన దినం**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), డిసెంబర్ 25:** అంటరానితనం, కుల వివక్ష, అసమానతలపై బాబాసాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ ప్రకటించిన చారిత్రక తిరుగుబాటుకు ప్రతీక డిసెంబర్ 25 అని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు డా. మార్షల్ దుర్గం నగేష్ పేర్కొన్నారు. భారత సమాజాన్ని శతాబ్దాలుగా బంధించిన మనువాద సంకెళ్లను తెంచేందుకు అంబేద్కర్ చేపట్టిన పోరాటానికి ఈ రోజు మైలురాయిగా నిలిచిందన్నారు. 1927 డిసెంబర్ 25న మహారాష్ట్ర కొంకణ్ ప్రాంతంలోని రాయగడ్ జిల్లా మహాద్ పట్టణంలో, వేలాది ప్రజల సమక్షంలో బాబాసాహెబ్ అంబేద్కర్ మనుస్మృతిని బహిరంగంగా దహనం చేసి బ్రాహ్మణీయ ఆధిపత్యానికి సవాల్ విసిరారని ఆయన గుర్తు చేశారు. ముంబయికి దక్షిణంగా సుమారు 150 కిలోమీటర్ల దూరంలో ఉన్న మహాద్ పట్టణం, ఈ సంఘటనతో సామాజిక విప్లవ చరిత్రలో చెరగని ముద్ర వేసిందన్నారు. మహాద్ సత్యాగ్రహ సదస్సు అనంతరం అక్కడే చితిని సిద్ధం చేసి, రాత్రి తొమ్మిది గంటల సమయంలో మనుస్మృతి దహన కార్యక్రమాన్ని నిర్వహించారని డా. మార్షల్ వివరించారు. "ఇదే మనుస్మృతి దహన భూమి", "అంటరానితనాన్ని రూపుమాపండి", "బ్రాహ్మణీయ సంస్కృతిని పాతిపెట్టండి" వంటి నినాదాలతో ఆ ప్రాంతమంతా మార్మోగిందన్నారు. మనుస్మృతి అనేది కులవ్యవస్థను చట్టబద్ధం చేసి, శ్రమజీవులను బానిసలుగా మలిచిన గ్రంథమని విమర్శించారు. అందుకే అంబేద్కర్ దాన్ని






కేవలం తిరస్కరించడమే కాకుండా, బహిరంగంగా దహనం చేసి సమానత్వం, మానవ గౌరవం, న్యాయసమాజ నిర్మాణానికి దారి చూపారని స్పష్టం చేశారు. అప్పటి నుంచి ప్రతి ఏటా డిసెంబర్ 25ను దళితులు, అంబేద్కరైట్లు 'మనుస్మృతి దహన దినం'గా పాటిస్తూ, మనువాద భావజాలానికి వ్యతిరేకంగా పోరాట సంకల్పాన్నిపునరుద్ధరించుకుంటున్నారని తెలిపారు. "మనువాదం పుస్తకాల్లో మాత్రమే కాదుమన ఆలోచనల్లో ఉన్నంత కాలం పోరాటం ఆగదు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడవడమే ఆయనకు నిజమైన నివాళి" అని డా. మార్షల్ దుర్గం నగేష్ వ్యాఖ్యానించారు.

# యాసంగి పంట కోసం మొండికుంట చెరువు మరమ్మత్తులు

**జమ్మికుంట, డిసెంబరు25 (ప్రజాజ్యోతి) :** జమ్మికుంట మండలంలోని మడిపల్లి వ్యవసాయ పంటల కోసం మొండికుంట చెరువు మరమ్మతులు గురువారం నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో చెరువులోని నీరు బయటకి వెళ్లకుండా నిల్వ ఉంచడం కోసం చెరువు చుట్టూ కందకం తవ్వించి చుట్టు కట్ట నిర్మాణానికి మరమ్మత్తులు చేపట్టారు.. మడిపల్లి గ్రామ రైతులు యాసంగి పంటను పూర్తిస్థాయిలో పండించడం కోసం ఈ కార్యక్రమం చేపట్టినట్లు



మడిపల్లి గ్రామ నూతన సర్పంచ్ తిరుమల - వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కస్తూరి శ్రీనాథ్ వార్డు సభ్యులు రహమాన్, పసర కొండ శ్రీనివాస్, బోనగాని సురేష్, అంజి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భాదినేని కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

**బుగ్గారం డిసెంబర్ 25(ప్రజాజ్యోతి):** బుగ్గారం మండలం గోపులాపూర్ వాస్తవ్యులు మాజీ ఎంపీపీ, సింగిల్ విండో చైర్మన్, జడ్పీటీసీ సభ్యులు భాదినేని రాజేందర్ తండ్రి భాదినేని రాజమల్లు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను గురువారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. ఈ సందర్భంగా భాదినేని రాజేందర్ తో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చి, రాజమల్లు గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ పరామర్శలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంగుల అశోక్



తో పాటుగా స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కండక్టర్ పై దాడి చేసిన ప్రయాణికుడి పై కేసు నమోదు

**గంగాధర డిసెంబర్ 25:(ప్రజా జ్యోతి):** కరీంనగర్ 2 డిపోకి చెందిన 7794 అనే నెంబర్ గల పల్లెవెలుగు బస్సు గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామం నుండి కరీంనగర్ కి వెళ్తుండగా బూరుగుపల్లి లో ఎక్కిన ప్రయాణికుడు అవునూరి భాస్కర్ హన్మజీపేట గ్రామం , వేములవాడ మండలానికి చెందిన వ్యక్తి అతిగా మద్యం సేవించి బస్ లో న్యూసెన్స్ చేస్తుంటే ఎందుకు ఇలా చేస్తున్నావు అని బస్ కండక్టర్ వడ్డేపల్లి సతీష్ కుమార్ అడిగినందుకు అతనిని బూతులు తిడుతూ అతనిపై దాడిచేసి కొట్టాడని బస్ కండక్టర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్ఐ వంశీకృష్ణ తెలిపారు .

# బంగ్లాదేశ్ హిందువులపై దాడులకు నిరసన




**కథలాపూర్, డిసెంబర్ 25(ప్రజాజ్యోతి):** బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న మారణహోమాన్ని నిరసిస్తూ కథలాపూర్ మండలం తాండ్రియాలలో గురువారం రాత్రి గ్రామస్థులు, యువకులు ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పలు ఇతర దేశాలలో హిందువులపై పైశా చికంగా ఉన్మాది చర్యలకు పాల్పడడం హేయమన్నారు. బంగ్లాదేశలో హిందూ యువకుడిని పెట్రోల్పోసీ తగలబెట్టడం దారుణమన్నారు. ఇటువంటి సంఘటనలను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. ఇప్పటికైనా హిందువులంతా మేల్కొని ఐక్యంగా ఉంటూ ప్రజాస్వామ్యబద్ధంగానే ప్రతిఘటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దాడుల్లో మృతిచెందిన వారికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి జంగ శివాని రంజిత్, ఉప సర్పంచ్ జనార్దన్ రెడ్డి, మాజీ సర్పంచి గంగాప్రసాద్, మాజీ వైస్ఎంపీపీ కిరణ్ రావు, ముస్కెం తిరుపతి, బిల్ల గణేష్,రాజు, యువకులు వినయ్, తిరుపతి, సతీష్, సునీల్ తదితరులు యువకులు పాల్గొన్నారు.


# నట్టల నివారణ మందును సద్వినియోగం చేసుకోవాలి

**- సర్పంచ్ ముదాం రవి**

**కథలాపూర్, డిసెంబర్ 25(ప్రజాజ్యోతి):** మేకలు, గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని పశువుల పెంపకం దారులు సద్వినియోగం చేసుకొవాలని గ్రామ సర్పంచ్ ముదాం రవి అన్నారు. గురువారం సిరికొండ గ్రామంలో జూ. పశువైద్యాధికారి రాజ్ కుమార్ తో కలిసి సర్పంచ్, ఉప సర్పంచ్ రవి, మల్లయ్య జీవాలకు ఉచిత నట్టాల నివారణ మందులను వేశారు. అనంతరం గ్రామస్థులు నూతన సర్పంచ్, ఉప సర్పంచులు శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన పల్లా అపర్ణ-సురేష్ దంపతులు




**సుల్తానాబాద్ డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ పట్టణానికి చెందిన పెద్దపెల్లి జిల్లా ఆర్యవైశ్య జిల్లా మాజీ అధ్యక్షురాలు పల్లా అపర్ణ%-%సురేష్ దంపతులు గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కార్యాలయంలో చైర్మన్ కల్వ సుజాతను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా చైర్మన్ కల్వ సుజాతను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆర్యవైశ్య సమాజ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, ప్రభుత్వ పథకాల ద్వారా సమాజానికి మరింత మేలు చేకూర్చే అంశాలపై ఇరువురు చర్చించారు.ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు సమాజానికి దిశానిర్దేశం చేస్తున్నాయని పల్లా అపర్ణ పేర్కొన్నారు. సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాలని చైర్మన్ కల్వ సుజాత ఈ సందర్భంగా సూచించారు.

# సుల్తానాబాద్‌లో అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి వేడుకలు ఘనంగా




**సుల్తానాబాద్ డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):** భారతరత్న, మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి వేడుకలను సుల్తానాబాద్ మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి, స్వీట్లు పంపిణీ చేసి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి, రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి హాజరై ప్రసంగించారు.వాజ్‌పేయి జీవితాంతం దేశ సౌభాగ్యం, అభివృద్ధి, ప్రజాస్వామ్య విలువల కోసం అంకితభావంతో పనిచేసిన మహానేత అని వారు కొనియాడారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా దేశహితమే లక్ష్యంగా రాజకీయాలు చేసిన నాయకుడు వాజ్‌పేయి ని గుర్తు చేశారు.దేశంలో కనెక్టివిటీ పెంపునకు జాతీయ రహదారుల నిర్మాణానికి పునాది వేసిన దూరదృష్టి గల నేత వాజ్‌పేయి గారని తెలిపారు. స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టు ద్వారా ఢిల్లీ%-%ముంబై%-%చెన్నై%-%కోల్కతాలను అనుసంధానించి, భారత మౌలిక వసతుల చరిత్రలో విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. రహదారులే ఆర్థిక ప్రగతికి జీవనాడులని నమ్మిన నాయకుడు ఆయనేనని స్పష్టం చేశారు.ప్రజాస్వామ్యం సంవాదంతో వర్ధిల్లుతుందని, వివాదంతో కాదని నమ్మిన రాజనీతిజ్ఞుడు వాజ్‌పేయి గారని, రాజకీయాలను అధికార సాధనంగా కాకుండా సేవా యజ్ఞంగా భావించిన మహోన్నత నేత అని వక్తలు ప్రశంసించారు. నాడు వాజ్‌పేయి వేసిన అభివృద్ధి పునాదులు నేడు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్‌మాల, గతి శక్తి వంటి పథకాల రూపంలో దేశవ్యాప్తంగా విస్తరిస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, జిల్లా కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్, కార్యదర్శి వేగోలపు శ్రీనివాస్ గౌడ్, సామాజిక నాయకులు ఎగోలపు సదయ్య గౌడ్, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు మాటూరి లత, పట్టణ ఉపాధ్యక్షులు గజభింకర్ పవన్, ఎనగందుల సతీష్, ఎలవేని తిరుపతి, భూసారపు సంపత్, ప్రధాన కార్యదర్శి కందునూరి కుమార్, బుర్ర సతీష్ గౌడ్, ఓ బి సి మోర్చా అధ్యక్షులు శ్రీగిరి సుధాకర్, ఎల్లంకి రాజు, వల్స సాయికిరణ్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పాతర్లపల్లిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## చర్చిలో నూతన పాలకవర్గానికి సన్మానం



**జమ్మికుంట, డిసెంబర్25 ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలం పాతర్లపల్లి గ్రామంలో యేసుక్రీస్తు ప్రార్ధన మందిరంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి ఫాస్టర్ షెడ్రేక్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన గ్రామ సర్పంచ్ రమణారెడ్డి ని, రోహిణి, కోడం శంకర్‌లను ఘనంగా సత్కరించారు. ఉప సర్పంచ్ చల్లూరి కుమార్ ను, వార్డ్ మెంబెర్స్ కోడం నవీన్,రామ్ శ్రవణ్,కోడం రోహిణి, కోడం శంకర్ ను సన్మానించారు.. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమం లో చల్లూరి ప్రసాద్, పుల్ల సురేష్, మమత, సమ్మయ్య మరియు ప్రజలు పాల్గొన్నారు.అనంతరం సర్పంచ్ రమణారెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, సోదరభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పరస్పరం సహకరించుకుంటూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# చీకోడ్ గ్రామ ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం

**ముస్తాబాద్, డిసెంబర్ 25 ( ప్రజా జ్యోతి ):** చీకోడ్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ బొమ్మన ఆంజనేయులు , ఉపసర్పంచ్ ఆస రంజిత్ మరియు వార్డు సభ్యులు గున్నాల వెంకటస్వామి గౌడ్ గున్నాల రేఖ వెంకటస్వామి గౌడ్ , బనుక నాగరాజ్ , గొట్టిగల స్వప్న మల్లేష్ ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు అంకితభావంతో పనిచేయాలని, ప్రజల ఆశలు నెరవేర్చేలా సమిష్టిగా ముందుకు సాగాలని పలువురు నాయకులు సూచించారు. ప్రజల విశ్వాసంతో గెలిచిన పాలకవర్గం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు.ఈ సన్మాన కార్యక్రమంలో కేటీఆర్ సేన మండల ఉపాధ్యక్షుడు కరెడ్ల మల్లారెడ్డి, మేకల అరుణ్ రెడ్డి, ఆరేపల్లి విష్ణుమూర్తి తదితరులు పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా, ఆత్మీయ వాతావరణంలో సాగింది.



# శ్రీ చైతన్య కళాశాలలో గుడ్ గవర్నెన్స్ డే



**చొప్పదండి, డిసెంబర్ 25(ప్రజా జ్యోతి):** నెహ్రూ యువ కేంద్ర, నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి సందర్భంగా చొప్పదండి శ్రీ చైతన్య కళాశాలలో గురువారం "గుడ్ గవర్నెన్స్ డే"కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ రత్నాకర్ అటల్ బిహారీ వాజపేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ , నవతరం యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు జాగిరి సాయిగణేష్, చల్ల అనూష్, కొత్త అఖిల్, వరుణ్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపల్లిలో యువతకు క్రీడా ప్రోత్సాహం

**వేములవాడ, డిసెంబర్. 25: ప్రజాజ్యోతి.** మరిపల్లిసర్పంచ్‌లాస్యప్రణీత్‌గ్రామంలోయువతకేంద్రంగాప్రత్యేకకార్యక్రమంఘనంగానిర్వహించారు .గ్రామ సర్పంచ్ ఇల్లందుల లాస్య ప్రణీత్ ఆధ్వర్యంలో గ్రామ యువకులకు క్రికెట్ మ్యాట్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా యువతను క్రీడల వైపు ప్రోత్సహించి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యమని సర్పంచ్ తెలిపారు.అలాగే గ్రామ అభివృద్ధి, యువత సంక్షేమానికి అందిస్తున్న సేవలకు గుర్తింపుగా గ్రామ యువకుల ఆధ్వర్యంలో సర్పంచ్ లాస్య ప్రణీత్‌కు ఘనంగా సన్మానం చేశారు. గ్రామంలో క్రీడలు, అభివృద్ధి కార్యక్రమాలకు నిరంతర సహకారం అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# దంత వైద్య సేవలను ప్రజలు వినియోగించు కోవాలి

**.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**జిల్లా ఆసుపత్రిలో దంత వైద్య చికిత్స చేయించుకున్న జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), డిసెంబర్-25:** ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న దంత వైద్య సేవలను అవసరమైన ప్రజలు వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు. దంత సమస్యలతో కొన్ని రోజులుగా ఇబ్బంది పడుతున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ శస్త్ర చికిత్స (రూట్ కెనాల్) చేయించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గత కొంతకాలంగా పంటి నొప్పితో బాధపడుతున్నానని, జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న దంత వైద్య నిపుణుల సూచన మేరకు నేడు తనకు రూట్ కెనాల్ ట్రీట్మెంట్ విజయవంతంగా జరిగిందని కలెక్టర్ తెలిపారు. దంతాలను పీకే స్థాయి నుంచి ఇప్పుడు దంతాలను కాపాడే సూపర్ స్పెషాలిటీ దంత వైద్య సేవలు నిర్వహించే స్థాయికి ప్రభుత్వ ఆసుపత్రులు ఎదిగాయని, జిల్లా కలెక్టర్ గా తాను, స్థానిక ఎమ్మెల్యే, ఇతర ప్రజా ప్రతినిధుల నిరంతర పర్యవేక్షణ కారణంగా ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందుతున్నాయని కలెక్టర్ తెలిపారు. వివిధ విభాగాల్లో క్లిష్టమైన



ఆపరేషన్లు పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో విజయవంతంగా నిర్వహిస్తున్నారని, రాష్ట్రంలోనే నెంబర్ వన్ ఆసుపత్రిగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, జిల్లా ప్రజల సైతం ఆస్పత్రి అందించే విస్తృతమైన వైద్య సేవలు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ రూట్ కెనాల్ శస్త్ర చికిత్సలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, డాక్టర్ సత్య అన్వేష్ డాక్టర్ విజయ్ కుమార్ డాక్టర్ సుష్మితరావు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్యాటరీల దొంగతనాలు చేసిన ఇద్దరి అరెస్ట్, 10 బ్యాటరీల రికవరీ

**చొప్పదండి, డిసెంబర్ 25 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం భూపాలపట్నం కి చెందిన గోగులకొండ మహేష్, తిమ్మాపూర్ మండలం నల్గొండ గ్రామానికి చెందిన నిషాని నరేష్ లు కలిసి చొప్పదండి మండలంలో పలు వాహనాల బ్యాటరీలు దొంగలించడానికి ప్రయత్నం చేస్తుండగా వారిని పట్టుకొని కేస్ నమోదు చేసినట్లు ఎస్సై నరేష్ రెడ్డి గురువారం తెలిపారు. మహేష్ గతంలో జల్సాలకు అలవాటు పడి ,దొంగ తనాలు చేసి జైలుకి వెళ్ళివచ్చాడు. కరీంనగర్ లో పరిచయం అయిన అతని స్నేహితుని బావ నరేష్ కు డబ్బులు అవసరం ఉంది అని మహేష్ తో అనగా తన స్కూటీ తీసుకొని వస్తే డబ్బులు ఇస్తా అని చెప్పగా నరేష్ తన



స్కూటీ తీసుకొని రాగా బుధవారం రాత్రి ఇద్దరు కలిసి ముందుగాగుమ్లాపూర్,కాట్నపల్లి,ఆర్నకొండ గ్రామాల్లో 5 బ్యాటరీలు దొంగిలించి వాటిని చొప్పదండి పట్టణం లోని స్క్రాప్ షాప్ యజమాని అనుమాండ్ల మల్లేశం కి విక్రయించారు. భూపాలపట్నం రోడ్డు పక్కన నిలిపిన రెండు లారీ ల్లో 5 బ్యాటరీలు దొంగలించడానికి ప్రయత్నించగా వారిని లారీ డ్రైవర్ లు పట్టుకొని పోలీసులకు అప్పగించారు.వారిని విచారించగా ముందుగా దొంగలించిన 5 బ్యాటరీలు స్క్రాప్ షాపు యజమానికి విక్రయించామని చెప్పారు. మొత్తం 10 బ్యాటరీలు రికవరీ చేసి కేసులు నమోదు చేసి దొంగలను అరెస్ట్ చేసామని ఎస్ఐ నరేష్ రెడ్డి వివరించారు.

## ప్రజల బాధలు పట్టించుకోని మున్సిపల్ అధికారులు

**స్మార్ట్ సిటీ పేరా కోట్ల రూపాయల దోపిడి- సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్**




**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ నగరంలోని కట్ట రాంపూర్ నుండి కోతి రాంపూర్ వెళ్లే రహదారి గతకొన్ని సంవత్సరాలుగా వాహనాలు, పాదాచారులు నడవలేని దుస్థితిలో ఉందని దీనిని బాగు చేయడంలో మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలం చెందారని శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం రోజున సిపిఐ ఆధ్వర్యంలో అధ్వాన్నంగా ఉన్న కట్ట రాంపూర్ నుండి కోతి రాంపూర్ వెళ్లే దారిగుంతలు గా ఉన్న రోడ్డు ను పరిశీలించారు.ఈ సందర్భంగా పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ కరీంనగర్ నగరంలో పైన పటారం లోన లోటారంలాగా రోడ్ల నిర్మాణం జరుగుతుందని ప్రధాన రహదారులను బాగు చేస్తున్నారు తప్ప అంతర్గత రహదారులను పట్టించుకునే నాధుడే కరువైందని ఆరోపించారు.అధ్వాన్నంగా ఉన్న రహదారులను మరమ్మత్తులు చేపించడంలో మున్సిపల్ అధికారులు ఘోరంగా విఫలమయ్యారని ఇంత అధ్వాన్నంగా ఉన్న రోడ్డును బాగు చేపించడంలో కమిషనర్ నిర్లక్ష్యం వహించడం సిగ్గుచేటు అన్నారు.స్మార్ట్ సిటీలో నిధులు పెట్టాం రోడ్డు వేస్తామని ప్రజలకు అబద్ధపు మాటలు చెప్పి కాలయాపన చేశారని గతంలోని ప్రజాప్రతినిధులు దీనిని ఏమాత్రం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు.వందల కోట్ల నిధులు స్మార్ట్ సిటీ నుంచి వచ్చినయని రోడ్లను అభివృద్ధి చేస్తున్నామని చెప్పుతున్నారని ఆచరణలో మాత్రం ఇది చూస్తే మనకు అర్థమవుతుందని పేర్కొన్నారు. గతంలో స్మార్ట్ సిటీ పనుల్లో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని దీనిపై ప్రభుత్వ%శ్% సమగ్ర విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు.వెంటనే ఈ రహదారి పనుల ను, నగరంలో అధ్వాన్నంగా మధ్యలో వదిలిపెట్టిన రోడ్లను వెంటనే పనులు ప్రారంభించి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. లేనిపక్షంలో నగరంలోని ప్రజలతో మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని పంజాల శ్రీనివాస్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు న్యాలపట్ల రాజు, కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, కసిరెడ్డి మణికంఠ రెడ్డి నగర కార్యవర్గ సభ్యులు కచిబోజుల సంతోష చారి, గామినేని సత్యం, అనంతగిరి, రమేష్ మాదాసు రాములు, శంకర్ సందీప్ నాగరాజు బ్రహ్మం, శ్రీ వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచిని సన్మానించిన మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్



**కాల్వ శ్రీరాంపూర్ డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని జాఫర్ ఖాన్ పేట్ గ్రామ సర్పంచ్ .యాదగిరి జోష్నా శ్రీనివాసులను మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ .గురువారం రోజున శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## మీర్జంపేటలో .ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**కేక్ కట్ చేసిన మార్కెట్ చైర్మన్ సర్పంచ్**



**కాల్వ శ్రీరాంపూర్ డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):ద** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మిర్జంపేట్ గ్రామంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రార్థన మందిరంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి .సర్పంచ్ పో చాలశైలజ. సదానందం గురువారం రోజున కేక్ కట్ చేసి .స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాలలో బీజేపీకి పెరుగుతున్న ఆదరణ

**పార్టీలో చేరిన పలువురు నేతలు గ్రామంలో నూతన ఉత్సాహం**

**సుల్తానాబాద్ డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ మండలం దేవునిపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీకి ఆదరణ రోజు రోజుకు పెరుగుతోంది. గ్రామానికి చెందిన బండి శిరీష%-%రమేష్‌తో పాటు పోతనవేణ చంద్రయ్య, అంజయ్య, బండి శంకర్, బండి రాజు, బండి రమేష్, సది, వెంకటేష్ తో పాటు మహిళలు యువకులు బీజేపీలో చేరడంతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం వెల్లివిరిసింది. బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి నాయకత్వంలో బిజెపి రాష్ట్ర నాయకులు నల్ల మనోహార్ రెడ్డిబుధవారం బీజేపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు నల్ల మనోహార్ రెడ్డి మాట్లాడుతూ%్% దేవునిపల్లి గ్రామంలో బీజేపీ పట్టు మరింత బలపడుతోందని తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాలను గ్రామ స్థాయిలో విస్తృతంగా నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.ఇప్పటివరకు టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల్లో కొనసాగిన వీరంతా బీజేపీ సిద్ధాంతాలు, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బీజేపీ తీర్థం పుచ్చుకున్నట్లు తెలిపారు.



# పెద్దపల్లిలో మనుస్మృతి వ్యతిరేక నిరసన

## కేవీపీఎస్ ఆధ్వర్యంలో మను స్మృతి పత్రాల దగ్ధానికి యత్నం

### అడ్డుకున్న పోలీసులు - రాజ్యాంగ పరిరక్షణకు పిలుపు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):** దేశంలో సామాజిక అసమానతలు, కుల వివక్షకు మూలకారణం మనుస్మృతేనని ఆరోపిస్తూ, కేవీపీఎస్ (కుల నిర్మూలన పోరాట సమితి) ఆధ్వర్యంలో పెద్దపల్లిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అంబేద్కర్ విగ్రహం ఎదుట మనుస్మృతి పత్రాలను దహనం చేసేందుకు గురువారం కేవీపీఎస్ నాయకులు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కన్నెపల్లి అశోక్ మాట్లాడుతూ, మనుస్మృతి భారత రాజ్యాంగ విలువలకు పూర్తిగా విరుద్ధమైన గ్రంథమని విమర్శించారు. కులవ్యవస్థను, అసమానతలను సమర్థించే అశాస్త్రీయ మనుధర్మ శాస్త్రం వల్లే దేశంలో ఇప్పటికీ వివక్ష కొనసాగుతోందని ఆయన ఆరోపించారు. రాజ్యాంగానికి ముప్పు ఉందని హెచ్చరికఅశోక్ మాట్లాడుతూ, విశ్వహిందూ పరిషత్, సంఘ పరివార్, ఆర్ఎస్ఎస్ వంటి సంస్థలు దేశంలో అహంకారపూరిత భావజాలంతో వ్యవహరిస్తూ, సామాజిక ఐక్యతకు, దేశ భద్రతకు ముప్పుగా మారుతున్నాయని విమర్శించారు. ప్రజలు చైతన్యవంతులై రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారత రాజ్యాంగం ఇచ్చిన సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం విలువలను కాపాడాలంటే మనుస్మృతి వంటి గ్రంథాలను



నిషేధించాల్సిందేనని డిమాండ్ చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన మార్గంలోనే సామాజిక న్యాయం సాధ్యమని పేర్కొన్నారు. పోలీసుల అడ్డంకినిరసన నేపథ్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొనగా, పోలీసులు అప్రమత్తమై మనుస్మృతి పత్రాల దహనానికి అనుమతించలేదు. శాంతిభద్రతల దృష్ట్యా నిరసనకారులను అక్కడి నుంచి చెదరగొట్టారు. ఈ కార్యక్రమంలో కల్లేపల్లి అశోక్, దిలీప్, రవీందర్, స్వర్ణ, ప్రకాష్, శివాజీ, ఇమ్రాన్ తదితరులు పాల్గొని, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

# మహిళకు అండాశయ శస్త్రచికిత్స విజయవంతం

## పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి వైద్యుల ఘనతచొరవ చూపిన ఏసీపీ కృష్ణ

### వైద్య బృందానికి అభినందనలు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 25:** పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి వైద్యులు మరో క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. అండాశయంలో గడ్డలతో బాధపడుతున్న ఓ మహిళకు శస్త్రచికిత్స నిర్వహించి ప్రాణాపాయం నుంచి తప్పించారు. బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన 40 ఏళ్ల మహిళ గత కొంతకాలంగా అండాశయ సంబంధిత సమస్యతో బాధపడుతోంది. ఆర్థిక స్తోమత లేక ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లలేక ఇబ్బంది పడుతున్న ఆమె పరిస్థితిని పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ గమనించారు. మానవతా దృక్పథంతో స్పందించిన ఆయన, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్‌తో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా చూడాలని కోరారు. దీంతో వెంటనే స్పందించిన ఆసుపత్రి వర్గాలు ఆమెను చేర్చుకున్నాయి. సదరు మహిళకు గతంలోనే నాలుగు పెద్ద ఆపరేషన్లు జరిగి ఉండటంతో, తాజా శస్త్రచికిత్స వైద్యులకు సవాలుగా మారింది. అయినప్పటికీ, గైనకాలజిస్ట్ డాక్టర్ అనసూయ నేతృత్వంలో డాక్టర్ రామం, సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్



తదితర బృందం అన్ని జాగ్రత్తలు తీసుకుని శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. ఆమె అండాశయంలోని గడ్డలను పూర్తిగా తొలగించారు. **ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలి:** క్లిష్టమైన సర్జరీని సమర్థవంతంగా నిర్వహించిన డాక్టర్ అనసూయ, డాక్టర్ రామంలను సూపరింటెండెంట్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా ఆసుపత్రిలో ప్రస్తుతం అన్ని రకాల అధునాతన శస్త్రచికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా నష్టపోవద్దని, ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు.

# పోతుగల్ వార్డు సభ్యులకు ఘన సత్కారం

**ముస్తాబాద్, డిసెంబర్ 25( ప్రజా జ్యోతి ):** ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన వార్డు సభ్యులు కారంగుల వెంకట్రావు, ఆది శేఖర్ వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వారిని శాలువాలతో ఘనంగా సత్కరించి, పార్టీకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలిచే పార్టీ అని, గ్రామాల అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. పోతుగల్ గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో సహకరిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దిగారి శ్రీనివాస్, ముస్తాబాద్ మాజీ సర్పంచ్ ఓరగంటి తిరుపతి, ఎన్ఆర్ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు



తోటతా ధర్మేందర్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా చల్ల దంపతుల జన్మదిన వేడుకలు




**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):** నగర మాజీ డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి, టిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ దంపతుల జన్మదినాన్ని పురస్కరించుకొని వారి శ్రేయోభిలాషులు, అభిమానులు జన్మదిన వేడుకలనుఘనంగా నిర్వహించారు. మొదటగా మంకమ్మతోటలోని శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామిఆలయం తో పాటు పాత బజారులోని శివాలయంలో ప్రత్యేక పూజలుచేసిన చల్ల హరిశంకర్ దంపతులు. ఈ సందర్భంగా వేదపండితులువారిని ఆశీర్వదించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమానంతరం ఎమ్మార్ మున్నూరు కాపు సంక్షేమ సంఘం, సర్కస్ గ్రౌండ్ లెజెండ్ వాకర్ అసోసియేషన్, మంకమ్మ తోట ,రాంనగర్ గౌడ సంఘం యూత్,బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. 37వ డివిజన్ మహిళలు కేక్ కట్ చేసి శాలువా తో సత్కరించారు. డివిజన్ ప్రముఖులు, మీకోసం కార్యాలయం వ్యక్తిగత సిబ్బంది,హరిశంకర్ మిత్రబృందం, ఆధ్వర్యంలోమీ సేవకార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. వారికి పుష్పగుచ్చాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. హౌసింగ్ బోర్డులోని వీరబ్రహ్మేంద్ర వృద్ధుల ఆశ్రమంలో బిఆర్ఎస్ నాయకులు సత్తినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమము నిర్వహించారు. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కన్నల రేణుక, మరియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో.. వేడుకలను జరిపారు. అదేవిధంగా పాత బజారులోని శివాలయం ప్రాంగణంలో బిఆర్ఎస్ నాయకులు పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకలను జరిపిన వారందరు హరిశంకర్ దంపతులు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సత్తినేని శ్రీనివాస్ మాట్లాడుతూచల్ల హరిశంకర్ స్వరూపారాణి జన్మదిన వేడుకలను నగరంలో ఘనంగా నిర్వహించామనివేడుకలతో పాటు పరి సేవా కార్యక్రమాలను చేపట్టినట్టు తెలిపారు. వీరబ్రహ్మేంద్ర వృద్ధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. అదేవిధంగా మొక్కలు నాటామని తెలిపారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలను నిండు నూరేళ్ల జరుపుకొని ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చల్ల హరి శంకర్ మిత్రులు, బంధువులు, వారి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గూడెం గ్రామంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహణ

**ముస్తాబాద్, డిసెంబర్ 25 ( ప్రజా జ్యోతి ):** గూడెం గ్రామంలో క్రిస్మస్ పండుగను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ఐ చర్చి పాస్టర్ మణిరత్నం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, యేసుక్రీస్తు జన్మదినాన్ని



గుర్తుచేసుకుంటూ సందేశాలు ఇచ్చారు. చర్చిని పండుగ శోభతో అలంకరించగా, క్రిస్మస్ కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలోని క్రైస్తవ సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రార్థనల్లో పాల్గొన్నారు. శాంతి, ప్రేమ, సోదరభావం ప్రతి ఒక్కరి జీవితంలో నిలవాలని పాస్టర్ మణిరత్నం సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# దేశంకోసం జీవితాన్ని త్యజించిన ధ్రువతార వాజిపాయ్

## -ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా భారీ ఉద్యమం-ఘనంగా దివంగత ప్రధాని జయంతి వేడుకలు

**పెద్దపల్లి జిల్లాప్రతినిధి, డిసెంబర్25, (ప్రజాజ్యోతి):** దేశంకోసం తన జీవితాన్ని త్యజించిన ధ్రువతార అటల్ బిహారీ వాజిపాయ్ అని భారతీయ జనతా పార్టీ నేతలు కొనియాడారు. గురువారం దివంగత మాజీ ప్రధాని, బిజెపి వ్యవస్థాపకుల్లో ఒకరైన వాజిపాయ్ 101వ జయంతి వేడుకలను బండారికుంటలోని అంబేద్కర్ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్ మాట్లాడుతూ, యుగపురుషుడు, త్యాగశీలి, తాత్వికుడు, రాజనీతిజ్ఞుడు, దార్శనికుడు, రచయిత, కవి, భరతమాత ముద్దుబిడ్డగా వాజిపాయిని అభివర్ణించారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, ఏబివిపి పూర్తి సమయ కార్యకర్తగా వాజిపాయి జీవితం ప్రారంభమై భారత ప్రధానమంత్రి వరకు ప్రస్థానం కొనసాగిందని తెలిపారు. స్వాతంత్ర్యోద్యమ కాలంలో క్విట్ ఇండియా వంటి ఉద్యమాల్లో, కాంగ్రెస్ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీకాలంలో దేశంకోసం ఉద్యమించి జైలు జీవితం గడిపారని తెలిపారు. ఆయన రాజకీయ ప్రస్థానంలో అనేక ఒడిదుడుకులను ధైర్యంగా ఎదుర్కొని నేటి యువతకు మార్గదర్శిగా నిలిచారన్నారు. కార్గిల్ యుద్ధ సమయంలో సైనికులకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చి వారిలో



ఉత్తేజాన్ని నింపి, పాకిస్తాన్ సేనలను మట్టికరిపించి దేశానికి అద్భుత విజయాన్ని అందించారని గుర్తు చేశారు. అంతకుముందు ఆయన చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వరరావు, కావేటి రాజగోపాల్, మాజీ కౌన్సిలర్ మహంత కృష్ణ, వొల్లే తిరుప,తి ప్రధాన కార్యదర్శులు గుడ్ల సతీష్, బోలవేన సురేందర్, మామిడి ఉమేష్, బిజెపి నాయకులు ముంజ రాజేంద్రప్రసాద్, గాదాసి సతీష్, ఆనందరావు, మధుకర్, అంజి, వినోద్, శ్రీనివాస్, నీరజ్, నాగరాజు, హేమంత్, పవన్ గణేష్, సురేష్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే గ్రామీణ ప్రజల ఆర్థిక అభివృద్ధి జరగాలి

## -మత్స్య సాగు వైపు రైతులు దృష్టి సారించాలి-కిసాన్ గ్రామీణ మేళాలో వక్తల అభిప్రాయం

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):** కిసాన్జాగరణ్ఆధ్వర్యంలోకరీంనగర్లోనిర్వహిస్తున్న'కిసాన్గ్రామీణమేళా'రెండవరోజుకార్యక్రమాలుఅత్యంతఉత్సాహంగా,కొనసాగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సదస్సులో వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు రైతులు పాటించాల్సిన ఆధునిక సాగు పద్ధతులు, ఆదాయ వృద్ధి మార్గాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ జాగరణ్ అధ్యక్షులు, మేళా నిర్వాహకులు పి. సుగుణాకర్ రావు మాట్లాడుతూఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎల్ఎండీ, మిడ్ మానేరు, ఎగువ మానేరు, కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టులతో నేడు ఒక లిలి'వాటర్ జంక్షన్ (జల కూడలి)గా రూపాంతరం చెందిందని తెలిపారు. సమృద్ధిగా నీటి వనరులు ఉన్న ఈ ప్రాంతంలో రైతులు కేవలం వరి పంటకే పరిమితం కాకుండా, చేపలు, రొయ్యల పెంపకం వంటి లాభసాటి రంగాల వైపు దృష్టి సారించాలని సూచించారు. భవిష్యత్తులో ఇక్కడి నుంచే విదేశాలకు చేపలు, రొయ్యలు ఎగుమతిచేసేస్థాయికిరైతులుఎదగాలని ఆకాంక్షించారు.ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం మాజీ రిజిస్ట్రార్ శ్రీ ఎల్. జలపతిరావు మాట్లాడుతూరైతులు అధిక దిగుబడులు సాధించడమే కాకుండా పంట మార్పిడి విధానాలు అనుసరించాలన్నారు. ముఖ్యంగా ఎఫ్పీఓలు ద్వారా సంఘటితమై, పంటల ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్ బాధ్యతలను రైతులే స్వయంగా నిర్వహించినప్పుడే వ్యవసాయం లాభసాటిగా మారుతుందని స్పష్టం చేశారు.ప్రముఖ వ్యవసాయ



నిపుణులు, స్వామినాథన్ శిష్యులు వెంకటేశ్వర్లు రైతాంగం ఎదుర్కొంటున్న ప్రస్తుత సమస్యలు, వాటికి సాధ్యమైన పరిష్కార మార్గాలపై సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన రచించినపుస్తకాన్నిఆవిష్కరించిరైతులకుఅంకితమిచ్చారు. **సదస్సులోని ఇతర ముఖ్యాంశాలు:**జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శ్రీ ప్రభాకర్ గారు గొర్రెల పెంపకం, చేపల పెంపకంలో ఉన్న లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎఫ్పీఓ అధ్యక్షులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మేళాలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు.గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమే దేశాభివృద్ధికి మూలాధారం అని వక్తలు ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారు.

# ఆటో కార్మికులను ఆదుకున్న మనసున్న మారాజు

**కొనరావుపేట: డిసెంబర్.25(ప్రజా జ్యోతి):** ఆటో కార్మికులను పెద్ద మనసుతో ఆదుకున్న గొప్ప మనసున్న మారాజు కేటీఆర్ మరియు చల్మెడ లక్ష్మీనరసింహారావు అని అన్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలు 12 వేలు ఇస్తామని మాట తప్పిన ప్రభుత్వం అని ఆటోడ్రైవర్ అన్నలను రోడ్డున పడేసిందని ఈరోజు ఆటో కిస్తీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని డ్రైవర్ అన్నలకు ఇన్సూరెన్స్ కట్టే పరిస్థితిలో లేరని గ్రహించిన చల్మెడ లక్ష్మీనరసింహారావు ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబం ఇబ్బందులు పడకుండా కేటీఆర్ గొప్ప మనసుతో ఐదు లక్షల ఇన్సూరెన్స్ చేయించారు దానికి తోడుగా వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు వారి ఆసుపత్రిలో ఉచిత ఆరోగ్య భీమా చేయించారు వారికి కార్మికుల కుటుంబం ఆరోగ్యంతో



సంతోషంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు


**రామగిరి, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** భారతదేశ మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారి వాజ్‌పేయి



జన్మదినాన్ని సెంటినరీ కాలనీలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మండల బీజేపీ నాయకులు నాంసాని మహేష్, తోట్ల రాజు, గసిరెడ్డి నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ శ్రేణులు వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి స్వీట్స్ పంచారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డిసెంబర్ 25న వాజ్‌పేయి జన్మదినాన్ని ఏటా సుపరిపాలన దినోత్సవంగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ తరఫున ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తొలి వ్యక్తి అటల్ బిహారి వాజ్‌పేయి అని, అపార రాజకీయ అనుభవంతో అపర చాణక్యుడిగా, అజాత శత్రువుగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. వాజ్‌పేయి మూడుసార్లు ప్రధానిగా సేవలందించగా, ఐదు దశాబ్దాల పాటు పార్లమెంటు సభ్యుడిగా పనిచేసి తొమ్మిదిసార్లు లోక్‌సభకు, రెండుసార్లు రాజ్యసభకు ఎన్నికయ్యారని గుర్తుచేశారు. ప్రతిపక్ష నేతగా, కేంద్ర మంత్రిగా, పార్లమెంటు స్టాండింగ్ కమిటీల చైర్మన్‌గా కీలక బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తోట్ల రాజు, ఉపాధ్యక్షులు నాంసాని మహేష్, టౌన్ ప్రెసిడెంట్ చిద్దురాల శివ, బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్ గసిరెడ్డి నాగరాజ్, జనరల్ సెక్రటరీ ముక్కెర మణికంఠ, సీనియర్ నాయకులు కలికోట రమణచారి, చెల్కల ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**మంథని డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):** మంథని మండలంలోని



బట్టుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మైసమ్మ గుడి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. మంథని ఎస్ఐ- 2 సాగర్ కథనం ప్రకారం 8 ఇంక్లైన్ కాలనీకి నివాసము ఉంటున్న పిడుగు రాజ్ కుమార్ (33), రామ్ శెట్టి కిష్టయ్య (39)లు టీఎస్ 22 హెచ్ 8758 నెంబర్ గల టీవీఎస్ జూపిటర్ స్కూటీపై మేడారం వెళ్లి తిరిగి బుధవారం అర్ధరాత్రి వస్తున్నారు. ఈ క్రమంలో మైసమ్మ గుడి వద్ద ఎటువంటి సూచికలు లేకుండా ఏపీ 15 వై 2558 ట్రాక్టర్, ఏపీ 15 వై 2559 నెంబర్లు గల ట్రాలీతో ఆగి ఉండడంతో రాత్రివేళ కనిపించకపోవడంతో స్కూటీతో డీ కొట్టడంతో రాజ్ కుమార్, కిష్టయ్య లు అక్కడికక్కడే మృతి చెందారు. రాజ్ కుమార్ తండ్రి పిడుగు బక్కయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్ సతీష్ అని తెలిసిందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సాగర్ తెలిపారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్

**రామగిరి, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి) :**మండలంలోని రత్నాపూర్



గ్రామపంచాయతీ పరిధిలో గురువారం క్రిస్మస్ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. రాంనగర్‌లోని చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. కల్వరి సువార్త సంఘం చర్చిలో పాస్టర్ రవి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, పెద్ద ఎత్తున హాజరైన క్రైస్తవులు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. 8వ కాలనీలో కూడా ప్రార్థన కార్యక్రమాలు కొనసాగాయి. ఈ సందర్భంగా సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, వార్డు సభ్యులు బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్నం మణితేజలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. చర్చ్ సభ్యులు జి. ప్రభాకర్, అట్టే జోసెఫ్, కొండ్ర నవీన్, ఎక్కడి సర్వయ్య, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి హిందువు భగవద్గీత నేర్చుకోవాలి

**-రోజుకు రెండు భగవద్గీత శ్లోకాలు -హిందూ సాంప్రదాయాన్ని ముందు తరాలకు అందించాలి**

**-భారతీయ సంస్కృతి చాలా గొప్పది -రామాయణంలోని ప్రధాన అంశాల వివరణ**

**-శ్రీ శ్రీ శ్రీ త్రిదండి దేవనాథ రామనుజ జి ఆర్ స్వామి**

**చొప్పదండి , డిసెంబర్ 25(ప్రజా జ్యోతి):** ప్రతిహిందువు భగవద్గీత నేర్చుకోవాలని, మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించాలని శ్రీ శ్రీ శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జి ఆర్ స్వామి అన్నారు. చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయాన్ని గురువారం ఆయన సందర్శించి ప్రవచనం నిర్వహించారు. ఆయనకు ఆలయ అర్చకులు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. పుష్పాలను జల్లుతూ స్వాగతం పలుకగా, వేద పండితులు, పంచాంగ కర్త జగన్నాథం విష్ణువర్ధనాచార్యులు, ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి, శ్రీ భాష్యం నవ్య కుమారులు పూర్ణ కుంభంతో స్వాగత సుమాంజలులు పలికారు. ఈ సందర్భంగా ఆలయంలోని అమ్మవార్లను ఆయన దర్శించుకుని ఆధ్యాత్మిక చింతన ప్రవచనాలను భక్తులకు వివరించారు. రామాయణంలోని ప్రధాన ఘట్టాలలోని అంశాలను భక్తులకు చక్కగా వివరించి చెప్పారు. అమృతనం, సీత గుణం, హనుమంతుని కర్తవ్యం తదితర అంశాలపై క్షుణ్ణంగా వివరించారు. ప్రతి హిందువు భగవద్గీతను నేర్చుకోవాలని, 700 శ్లోకాలలో రోజుకు రెండు శ్లోకాల ను నేర్చుకుంటే ప్రయోజనం ఉంటుందని అన్నారు. చిన్న జీయర్ స్వామి ఆధ్వర్యంలో వీటిని నిర్వహిస్తున్నారని, వీటిని భక్తులు వినియోగించుకోవాలని కోరారు. చరవాణి ద్వారా మంచిని నేర్చుకోవాలని, చెడును వదిలిపెట్టాలని తెలిపారు. భారతీయ హిందూ సంస్కృతి ప్రపంచంలోనే చాలా గొప్పదని, మన సంస్కృతి



సంప్రదాయాలను కాపాడుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జ్ఞాన సరస్వతి ఆలయం కు అనుబంధంగా కొనసాగుతున్న జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యుల బృందాలు, గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలలో సేవలను అందించడంతో వారికి ప్రశంస పత్రాలను అందజేసి ఆశీర్వాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞ వికాస తరంగాన్ని రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూమా రెడ్డి, మాజీ వైస్ చైర్పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య, పుల్యాల లక్ష్మారెడ్డి, గుర్రం ఆనంద రెడ్డి, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, తిప్పర్తి శ్రీనివాస్, కూర్మాచలం రత్నాకర్, ఎన్. ప్రేమ్ సాగర్, పలువురు జ్ఞాన సరస్వతి సేవ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. భక్తులందరికీ ఆశీర్వచనాలను అందజేశారు. ఈ సందర్భంగా జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు, గాయకులు చీకట్లలచ్చయ్య ఆలపించిన భక్తి పాటలు పలువురిని ఆకట్టుకున్నాయి.

## శాంతి సందేశమిచ్చిన యుగకర్త యేసు క్రీస్తు - పాస్టర్ సమూయేలు

**ముస్తాబాద్, డిసెంబర్ 25 ( ప్రజా జ్యోతి ):** మన తెలంగాణ రాష్ట్రం, రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలను పలు చర్చిలలో ఘనంగా నిర్వహించారు.ముస్తాబాద్ మండల కేంద్రంలో కర్మెల్ ప్రేయర్ హౌస్ చర్చిలో పాస్టర్ సమూయేలు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ సందర్భంగా పాస్టర్ సమూయేలు మాట్లాడుతూ, సర్వ మానవాళికి శాంతి, ప్రేమ, క్షమాగుణాల సందేశాన్ని అందించిన యుగకర్త యేసు క్రీస్తు అని పేర్కొన్నారు.యేసుక్రీస్తు భూమిపై అవతరించిన రోజును క్రిస్మస్ దినంగా జరుపుకోవడం ప్రతి ఒక్కరికీ ఆనందదాయకమని తెలిపారు. క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, కేక్ కట్ చేసి విశ్వాసులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విశ్వాసులు ఎలీషా, రాజు,



దేవిడ్, పర్శరాములు, రవి, రాజారత్నం, విలియం తదితర క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

# కల్వరి మందిరంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**క్రిస్మస్ కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే విజయరమణారావు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), డిసెంబర్ 25:** క్రిస్మస్ పండుగ సందర్భంగా పెద్దపల్లిలోని కల్వరి ప్రత్యక్షత ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.చర్చి ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రిస్మస్ కేక్‌ను ఎమ్మెల్యే కట్ చేసి, భక్తులు, ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు బోధించిన ప్రేమ, దయ, శాంతి వంటి విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో పాటించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మందిరం పాస్టర్ బొంకూరి షేడ్రక్, శ్యామ్ సిస్టర్ రహేల మాట్లాడుతూ, ఎమ్మెల్యే రాకతో పండుగ వాతావరణం మరింత ఉత్సాహంగా మారిందని తెలిపారు. క్రీస్తు జననం వెనుక ఉన్న ప్రేమ, త్యాగ సందేశాన్ని వారు వివరించారు.ఈ వేడుకల్లో స్థానిక సంఘ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నూగిళ్ల జడల సురేందర్, బోద్దుపల్లి శ్రీనివాస్, సయ్యద్ మస్రత్ తదితరులు పాల్గొన్నారు.

## స్వగ్రామాభివృద్ధికి సహకారం అందిస్తా

**గ్రామానికి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయిస్తా**

**పద్మనాభస్వామి ఆలయ నిర్మాణానికి సహకరిస్తా**

**నార్కోటిక్స్ ఎస్పీ (ఈగల్ టీం) రావుల గిరిధర్**



**తిమ్మాపూర్ డిసెంబర్ 25( ప్రజాజ్యోతి ):** తాను పుట్టిన స్వగ్రామం పాత నుస్తులాపూర్ తో పాటుగా ఇందిరానగర్, రామక్రిష్ణ కాలనీ గ్రామాలకు తనవంతుగా సహకారం అందిస్తూ, అందరి సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని నార్కోటిక్స్ ఎస్పీ (ఈగల్ టీం) రావుల గిరిధర్ తెలిపారు. తన సతీమణి చైల్డ్ రైట్స్ కమీషన్ మెంబర్ అపర్ణ తో కలిసి నుస్తులాపూర్ రెవెన్యూ గ్రామం రామకృష్ణకాలనీ గ్రామ పంచాయతీ పరిధిలోని అనంతపద్మనాభస్వామి ఆలయ స్థలాన్ని, అసంపూర్తిగా ఉన్న ఆలయ నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ గుజ్జుల శ్వేత, స్థానిక నాయకులతో కలిసి గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన పాలకవర్గంతోపాటు గ్రామస్తులందరూ సహకారం అందించాలని కోరారు. రాజీవ్ రహదారి పక్కనే ఉన్న ఆలయ స్థలంలో అనంతపద్మనాభ స్వామి ఆలయ నిర్మాణానికి గ్రామస్తులందరితోపాటు తాను కూడా దాతల సహకారంతో కృషి చేస్తానని తెలిపారు.ఆలయ స్థలానికి సంబంధించిన అన్నీ పత్రాలను ఎండోమెంట్ ఆఫీసులో సమర్పించి అనుమతులు తీసుకుని పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లుచేసుకుందామనిగ్రామస్తులతో పేర్కొన్నారు.తిరువనంతపురంలో మాదిరిగా ఆలయ నిర్మాణం చేపడితే భాగుంటుందని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.విలువైన ఆలయ స్థలం అన్యాక్రాంతం కాకుండా చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. తాను నుస్తులాపూర్, రామకృష్ణకాలనీ గ్రామాలకు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు సహకారం అందిస్తానని సంబంధించిన ఏర్పాట్లు చేసుకోవాలని గ్రామస్తులను కోరారు. గ్రామాల్లో ఇంటింటా సోలార్ పవర్, ఇంకుడు గుంతలు, వర్మీకంపోస్టు ఎరువుల తయారీకి ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ శ్వేత-ప్రణీత్ రెడ్డి తోపాటు వార్డు సభ్యులను ఎస్పీ దంపతులు సన్మానించారు.అనంతరం ఎస్పీ దంపతులను సర్పంచ్, వార్డు సభ్యులు,పలువురు న్యాయవాదులు, గ్రామస్తులు సన్మానించారు. ఆయన వెంట సర్పంచ్ తోపాటు మాజీ సర్పంచ్ లు రావుల రమేష్,గుజ్జుల రవీంధర రెడ్డి,కిన్నెర సారయ్య, నాయకులు సుగుర్తి జగదీశ్వరా చారి, కొమ్మెర మల్లారెడ్డి,దావు సంపత్ రెడ్డి,రావుల జీవన్,వేల్పుల ఓదయ్య,దావు శ్రీనివాస రెడ్డి,ఎదులాపురం సత్యం,నూనె సురేష్, వంగాల శ్రీనివాస్ రెడ్డి, బాల్ రెడ్డి,బాలస్వామి,శేఖర్ రెడ్డి, బోళ్ల శంకర్, న్యాయవాదులు గుజ్జ సతీష్,కటకం శ్రవణ్ కుమార్,సిరికొండ శ్రీధర్ రావు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పెందోట అనంతచారి, కొండపాక ప్రభాకర్, కర్ణకంటి తిరుపతి, సుగుర్తి బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.స్వగ్రామ పర్యటన కు వచ్చిన ఎస్పీ ని స్థానిక ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మంత్రి శ్రీధర్ బాబు


**రామగిరి, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** రామగిరి మండలంలోని




లద్నపూర్ గ్రామానికి చెందిన అడ్డురి సునీత ప్రవీణ్ కుమార్ దంపతుల కూతుళ్లు అడ్డురి శ్రీనిధి, శ్రీవిద్యల జన్మదినం సందర్భంగా బుధవారం రాత్రి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్, లద్నపూర్ సర్పంచ్ వనం రాంచందర్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రొద్ద బాపన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కండె పోశం, జిల్లా యువజన నాయకులు గొర్రె నరేష్ యాదవ్, సీనియర్ మైనారిటీ నాయకులు చాంద్ పాషా, ఎల్లే రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సిటీ కేబుల్ శ్రీను కుటుంబానికి పరామర్శ

**మృతురాలికి నివాళి అర్పించి, కుటుంబానికి భరోసా నింపిన సమతా ఫౌండేషన్**





**గోదావరిఖని, (ప్రజా జ్యోతి) డిసెంబరు 25:** గోదావరిఖని సిటీ కేబుల్ కెమెరామ్యాన్ శ్రీను కుమార్తె శ్రావ్య ఇటీవల గుండెపోటుతో మరణం చెందడం తీవ్ర విషాదాన్ని కలిగించిందని సమతా సైనిక దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సమత ఫౌండేషన్ చైర్మన్ డా. మార్వల్ దుర్గం నగేష్ అన్నారు..ఈ మేరకు గురువారం ఆయన రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్నతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.మృతురాలి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. తక్షణ సహాయంగా 25 కిలోల బియ్యం బస్తా అందజేశారు. వారి కుటుంబానికి సమత ఫౌండేషన్ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ముడిమడుగుల మల్లన్న మాట్లాడుతూ, చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, ఈ దుఃఖాన్ని తట్టుకునే శక్తిని కుటుంబానికి ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్థానికులు, మిత్రులు, సంఘ ప్రతినిధులు పాల్గొని మృతురాలికి నివాళులర్పించారు.



# క్రిస్మస్ వేదికపై రాజకీయ ఐక్యతకు ప్రతీక
# ఒకే వేదికపై రామగుండం తాజా-మాజీ ఎమ్మెల్యేలు

**కేక్ కట్ చేసి 'హ్యాపీ క్రిస్మస్' శుభాకాంక్షలు**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), డిసెంబర్ 25):** క్రిస్మస్ పండుగ సందర్భంగా రామగుండంలో అరుదైన రాజకీయ దృశ్యం ఆవిష్కృతమైంది. ఒకే వేదికపై రామగుండం నియోజకవర్గానికి చెందిన తాజా ఎమ్మెల్యే మరియు మాజీ ఎమ్మెల్యేలు కలిసి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం స్థానికంగా ఆసక్తికర చర్చకు దారితీసింది.క్రైస్తవ సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ఇద్దరు ప్రజాప్రతినిధులు కలిసి కేక్ కట్ చేసి పరస్పరం 'హ్యాపీ క్రిస్మస్' శుభాకాంక్షలు తెలియజేశారు. రాజకీయ భేదాలు పక్కనపెట్టి పండుగ సందర్భంలో ఒకే వేదికపై కలవడం మత సామరస్యానికి, సోదరభావానికి నిదర్శనంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.**సందేశంగా మారిన క్షణం:**ఈ కార్యక్రమం సందర్భంగా యేసుక్రీస్తు బోధించిన ప్రేమ, క్షమ, శాంతి సందేశాలు సమాజానికి ఎంత అవసరమో ఈ దృశ్యం గుర్తు చేసిందని చర్చి ప్రతినిధులు పేర్కొన్నారు. రాజకీయంగా భిన్నమైన అభిప్రాయాలు ఉన్నా, పండుగ వేళ ఐక్యతను చాటడం ప్రజలకు సానుకూల సంకేతమని అన్నారు.**సోషల్ మీడియాలో వైరల్:**కేక్ కట్ చేస్తున్న సమయంలో తీసిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వేగంగా వైరల్‌గా మారాయి. "రామగుండంలో రాజకీయాలకు అతీతంగా పండుగ ఐక్యత" అంటూ పలువురు నెటిజన్లు స్పందిస్తున్నారు. ప్రజాప్రతినిధులు ఇలాంటి సందర్భాల్లో కలిసివచ్చి సామాజిక సమైక్యతకు బలమివ్వాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.మొత్తంగా క్రిస్మస్ పండుగ సందర్భంగా రామగుండంలో చోటుచేసుకున్న ఈ సంఘటన రాజకీయ వాతావరణానికి మానవీయ స్పర్శను అందించిన ప్రత్యేక ఘట్టంగా నిలిచింది.

# మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజపేయి జయంతి వేడుకలు



**కోనరావుపేట: డిసెంబర్.25(ప్రజా జ్యోతి).:** కొనరావుపేట మండల కేంద్రంలో నీ భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ ధర్మారం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బీహార్ వాజ్‌పేయి జయంతి వేడుకలను మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూసుపరిపాలన అందించిన మహనీయుడుభారతదేశ రాజకీయాల్లో వాజ్‌పేయి దేశానికి సుపరిపాలన అందించడమే కాకుండా, నిస్వార్థ రాజకీయాలకు నిలువుటద్దంగా నిలిచిన గొప్ప సంఘ సంస్కర్త అని ప్రశంసించారు. ఆయన ప్రధానిగా ఉన్న కాలంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, ముఖ్యంగా మౌలిక సదుపాయాల కల్పనలో ఆయన చూపిన చొరవ మరువలేనిదని గుర్తు చేసుకున్నారు. ఆయన జీవితంక్రమశిక్షణ, అంకితభావం కలిగిన రాజకీయ నాయకుడిగా వాజ్‌పేయి జీవితం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు. "దేశం కోసం.. ధర్మం కోసం" అన్న నినాదంతో ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ గొట్టే రామచంద్రం,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, రాష్ట్ర నాయకులు పురుషోత్తం రావు ,జింక వెంకటి రాములు, సురేష్ పిల్లి వెంకటి , మొతుకు మోహన్ గిరి గట్టు , దుర్ల శంకర్,వెలుపల మహిపాల్, చల్ల జితేందర్ రెడ్డి, మల్లేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మావోయిస్టు అగ్రనేత గణేష్ మృతి

**ఓడిశా ఎన్‌కౌంటర్‌లో సీనియర్ కేడర్ హతం**

**రూ.1.10 కోట్ల ఇనాం ఉన్న నేతకు ముగిసిన ప్రయాణం**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):** మావోయిస్టు ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అగ్రనేత గణేష్ (69)





ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. ఓడిశా రాష్ట్ర అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో ఆయన మృతి చెందినట్లు భద్రతా వర్గాలు వెల్లడించాయి. గణేష్ తలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి రూ.1.10 కోట్ల ఇనాం ప్రకటించాయి.తెలంగాణ రాష్ట్రం నుంచి మావోయిస్టు ఉద్యమంలో కీలకంగా ఎదిగిన గణేష్, దశాబ్దాల పాటు భూగర్భ జీవితం గడిపాడు. 1980ల ప్రారంభం నుంచే నక్సలైట్ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న ఆయన, పలు దాడులు, వ్యూహాత్మక నిర్ణయాల్లో కీలక పాత్ర వహించినట్లు భద్రతా అధికారులు తెలిపారు.**తెలంగాణ-ఓడిశా సరిహద్దుల్లో ప్రభావం:**గణేష్ ప్రధానంగా తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఓడిశా సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టు కార్యకలాపాలను సమన్వయం చేశాడని సమాచారం. ఆయుధాల సమీకరణ, కేడర్ శిక్షణ, వ్యూహ రచనలో అనుభవజ్ఞుడిగా పేరొందాడు. ఈ నేపథ్యంలోనే భద్రతా దళాలు గత కొన్నేళ్లుగా ఆయన కోసం ప్రత్యేకంగా గాలింపు చర్యలు చేపట్టాయి.**ఎన్‌కౌంటర్ వివరాలు:**ఓడిశా అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు చేపట్టిన కాంబింగ్ ఆపరేషన్ సందర్భంగా ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో గణేష్ మృతి చెందినట్లు నిర్ధారణ అయ్యింది. ఘటన స్థలంలో ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.**మావోయిస్టు ఉద్యమానికి భారీ దెబ్బ:**గణేష్ మృతి మావోయిస్టు ఉద్యమానికి గణనీయమైన ఎదురుదెబ్బగా భద్రతా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. సీనియర్ నేతగా ఉన్న ఆయన లేకపోవడం వల్ల కేడర్‌లో గందరగోళం ఏర్పడే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.భద్రతా బలగాలు ప్రాంతంలో అప్రమత్తత పెంచి, మిగిలిన మావోయిస్టు కేడర్‌పై నిఘా కొనసాగిస్తున్నట్లు వెల్లడించాయి.

# సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా ముద్దం నగేష్

**గంగాధర డిసెంబర్ 25:(ప్రజా జ్యోతి):.- సర్పంచుల ఫోరం కార్యవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం** గంగాధర



మండల సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గాన్ని గురువారం మండలంలోని మధురానగర్ లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫోరం అధ్యక్షునిగా ఉప్పరమల్యాల సర్పంచ్ ముద్దం నగేష్, ఉపాధ్యక్షులుగా మధురానగర్ సర్పంచ్ వేముల భాస్కర్,కాసారం సర్పంచ్ వేముల జ్యోతి-దామోదర్,కొండయ్యపల్లి సర్పంచ్ మల్యాల వినయ్ సాగర్, ప్రధాన కార్యదర్శిగా కొండన్నపల్లి సర్పంచ్ రేండ్ల శ్రీనివాస్, కోశాధికారిగా బూరుగుపల్లి సర్పంచ్ దూలం కళ్యాణ్ కుమార్, కార్యదర్శులుగా లక్ష్మీదేవిపల్లి, కురిక్యాల, ర్యాలపల్లి, నారాయణపూర్ సర్పంచులు బాసవేణి శ్రీనివాస్, కడారి రేణుక కనకయ్య, బీ కొండ బాబలక్ష్మి మధు, లీగల్ సెల్ అడ్వైజర్స్ గా చర్లపల్లి (ఆర్ ), నాగిరెడ్డిపూర్ సర్పంచులు ఎట్టెకు కనకయ్య, గురుకొండ యశోద బాబు, గౌరవ అధ్యక్షులుగా తాడిజెర్రీ, ఇస్లాంపూర్, సర్వారెడ్డిపల్లి సర్పంచులు రామిడి రాజిరెడ్డి, బారాజు ప్రభాకర్ రెడ్డి, కరబూజ తిరుపతి గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అభినందించారు. సర్పంచులు ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు సర్పంచుల ఫోరం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న సుడా చైర్మన్

క్రిస్మస్ సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



నగరంలోనిపలు చర్చిలు సందర్శించారు.ముందుగా సిఎస్ఐ చర్చిలోజరిగిన వేడుకలలో పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.క్రిస్మస్ కేక్ కట్ చేసి పాస్టర్ కు తినిపించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి యేసు క్రీస్తు ఆశీర్వాదం ఇవ్వాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.క్రిష్టియన్ ల అభ్యున్నతికి కృషి చేస్తామని అన్నారు. అనంతరం నగరంలోని పలు చర్చిలు సందర్శించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా మడలేశ్వర స్వామి బోనాలు వార్షికోత్సవం



**ముస్తాబాద్, డిసెంబర్ 25( ప్రజా జ్యోతి ):**
ముస్తాబాద్ మండల కేంద్రంలో శ్రీ మడలేశ్వర స్వామి దేవాలయంలో గురువారం రోజున బోనాలు వార్షికోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా పూలతో అలంకరించగా, ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు సంప్రదాయ వేషధారణలో బోనాలు సమర్పిస్తూ, డప్పు చప్పుళ్లు, పోతరాజుల నృత్యాలతో ఊరేగింపులు నిర్వహించగా, గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఆలయ అర్చకులు ప్రత్యేక అభిషేకాలు, హెూమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువజనులు, మహిళలు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. బోనాల పండుగ ద్వారా గ్రామంలో ఐక్యత, ఆధ్యాత్మికత మరింత బలపడిందని పలువురు భక్తులు తెలిపారు.

# చొప్పదండి మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**చొప్పదండి, డిసెంబర్ 25(ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలంలోని పలు చర్చిలలో గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని హెూలీ షాలోమ్ చర్చ్ లో కేక్ కట్ చేసి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సర్వ మానవాళికి శాంతి ప్రేమ, క్షమాగుణాల సందేశాన్ని అందించిన యుగకర్త ఏసుక్రీస్తు అని అన్నారు. ఏసుప్రభువు భూమి పై అవతరించిన రోజు క్రిస్మస్ దినంగా జరుపుకోవడం ఆనందదాయకమని తెలిపారు. కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, చర్చ్ ఫాదర్ శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# గొర్రెలకు నట్టల నివారణ మందులు వేయించు కోవాలి

**సర్పంచ్ మోతె కనకయ్య**

**ధర్మారం డిసెంబర్ 25(ప్రజా జ్యోతి న్యూస్): .**
ధర్మారం మండలంలోని ఖిలావనపర్తి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మేకలకు, గొర్రెలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఖిలావనపర్తి గ్రామ సర్పంచ్ మోతె కనకయ్య పాల్గొని గొర్రెలకు నట్టల నివారణ మందులు వేశారు. మేకలకు,గొర్రెలకు ఎలాంటి వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తగా నట్టల నివారణ మందులు వేయించాలని గొర్రెల పెంపకం దారులను కోరారు. అనంతరం నూతన సర్పంచ్ ,పాలకవర్గం సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ రాజేందర్,వైద్య సిబ్బంది,యాదవ సంఘ అధ్యక్షులు మర్రి అంజయ్య, గొర్రెల కాపరులు పాల్గొన్నారు.



# మంథని బెతెల్ గాస్పల్ ప్రేయర్ మినిస్ట్రీస్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**మంథని డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):.**
మంథని మున్సిపాలిటీలోని ఎరుకల గూడెం బెతెల్ గోస్పల్ ప్రేయర్ మినిస్ట్రీస్ లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక పాస్టర్ ఎలిషా, క్రీస్తు జన్మదిన విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, విద్యుత్ సలహా మండలి సభ్యుడు శశిభూషణ్ కాచే, పిఎసిఎస్ ఎక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, కాంగ్రెస్ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జమీల్, సూరయ్య పల్లె సర్పంచ్ ఆర్ల నాగరాజు, పాస్టర్లు ఐతు ఎలీషా, ఐతు డేవిడ్, లూక, సమ్మయ్య రాజబాబు, మల్లేష్, శీను, విశ్వాసులు అధిక పాల్గొన్నారు.




# క్రిస్మస్ పర్వదినం భక్తిశ్రద్ధలతో క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనలు


**జమ్మికుంట, డిసెంబర్25 ( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట పట్టణంలో క్రిస్మస్ పర్వదినాన్ని క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు. ఏసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని చర్చి పరిసర ప్రాంతమంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది. సి ఎస్ ఐ సెంట్ పాల్స్ చర్చ్ నందు క్రీస్తు జన్మదిన సందర్భంగా ప్రత్యేక ఆరాధన కార్యక్రమం నిర్వహించారు.. సిఎస్ఐ సెంట్ పాల్ సంఘ సభ్యులు స్థానిక సంఘ కాపరి రెవరెండ్ జయానందం ఆధ్వర్యంలో ఉదయకాలమే క్రిస్మస్ ఆరాధన చేపట్టారు.. ఈ కార్యక్రమంలో 250 కుటుంబాలు ఆరాధనలో పాల్పంచుకున్నారు. ప్రత్యేక కేక్ కటింగ్ చేసి క్రీస్తు బోధలు వివరించడంతోపాటు అనేకులు దేవుని ప్రేమ ప్రజలకు పంచాలని సందేశం ఇచ్చారు. ఏసును స్మరిస్తూ భక్తి గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో క్రీస్తు భక్తులు పాల్గొన్నారు.



# మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి వేడుకలు

**పట్టణ శాఖ అధ్యక్షుడు కొలకాని రాజు**

**జమ్మికుంట, డిసెంబర్25 ( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో భారతరత్న మాజీ ప్రధాని అటల్ బీహారి వాజ్ పేయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్ పేయి చిత్రపటానికి పూల మాల వేసి నివాళు లు అర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా కొలకాని రాజు, ఆకుల రాజేందర్ మాట్లాడుతూ... వాజపేయి గొప్ప కవిగా, దేశభక్తుడిగా, దేశం కోసం అహర్నిశలు శ్రమించి దేశం కోసం సేవ చేసిన మహనీయులు, రాజకీయ నాయకులలో అజాత శత్రువు గా పేరుగాంచిన అటల్ జీ గారని కొనియాడారు. ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయని, పార్టీలు ఏర్పడతాయి, కనుమరుగవుతాయని దేశం మాత్రం శాశ్వతంగా ఉంటుందని అటల్ జీ అన్నారని గుర్తు చేశారు. అణు పరీక్షలు చేయొద్దని అమెరికా లాంటి దేశాలు హెచ్చరించిన అణు పరీక్షలు చేసి దేశ సత్తాని ప్రపంచ దేశాలకు చూపించారని, పాకిస్థాన్ పై 1999లో కార్గిల్ యుద్ధంలో వాజపేయి హయాంలో గెలిచామని, భావితరాలకు అటల్ జీ జీవితం స్ఫూర్తి అని కొనియాడారు, భారతరత్న అటల్ బీహారి వాజ్పేయి జయంతి రోజున సుపరిపాలన దినోత్సవం కేంద్రప్రభుత్వం ప్రకటించిందన్నారు. అటల్ జి ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, కైలాసకోటి గణేష్, రాజేష్ ఠాకుర్, మాచనపల్లి ఉపసర్పంచ్ రమేష్ యాదవ్, బచ్చు శివకుమార్, ఇటుకాల స్వరూప, గంగాభవాని, బూరుగుపల్లి రాము, తూడి రవిచందర్, వేముల జగన్, ఉడుగుల మహేందర్, కురిమిళ్ళ అశోక్, రామస్వామి, ముకుందా సుధాకర్, యాంసాని సమ్మయ్య, మురికి మహేష్, బొజ్జ శరత్, నాగపూరి విజయ్, దొడ్డే వేణు, ముదాం సురేష్, సిరియాల విజయ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చీఎ%-563 రహదారిపై జరుగుతున్న ప్రమాదాల నివారణకు గంగాధర ఎస్ఐ వంశీకృష్ణ చర్యలు

**గంగాధర డిసెంబర్ 25:(ప్రజా జ్యోతి):**
కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు గంగాధర మండలంలోని %చీఎ%-563 ప్రధాన రహదారిపై ప్రస్తుతం సంభవిస్తున్న ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు ప్రమాదాల నివారణకు గాను ఎస్ఐ వంశీకృష్ణ చర్యలు చేపట్టారు. మండలంలోని కొండన్నపల్లి గ్రామానికి అనుకోని ఉన్న కరీంనగర్ నుండి జగిత్యాలకి వెళ్లే జాతీయ రహదారి గుండా రోడ్డు ప్రక్కన పెరిగిన పిచ్చి చెట్లు,మొక్కల వలన రోడ్డు మీద వెళ్లే వాహనదారులకు ఎదురుగా వస్తున్నా వాహనాలు కనిపించక ,రోడ్డు చిన్నగా కావడం వలన ప్రక్క నుండి వెళ్ళడానికి వీలు లేక ప్రమాదాలు అవుతున్నాయని గ్రహించి రోడ్డు పక్కన పెరిగిన చెట్లు, పిచ్చి మొక్కలు మరియు ఇతర అడ్డంకులను ట్రాక్టర్ల సహాయంతో చదును చేశారు. ఈ చర్యలతో వాహనదారుల దృష్టి సరిగా నిలుపబడటం, అనవసర విఘటనలు తగ్గడం, మరియు ప్రమాదాల రేటు తగ్గడానికి మార్గం ఏర్పడుతుంది.

